సంక్షేమానికి పెద్దపీట

సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. నిరంతరం ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు.


ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ 5, 6, 11 వార్డుల పరిధి తురకవీధిలో పాల్గొన్న జెడ్పీచైర్మన్ పిరియా విజయ, ఎంఎల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


కోటబొమ్మాళి: కురుడులో అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరిస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు


కంచిలి: కుంబరినౌగాంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి


మందస: నర్సింగపురంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య, నాయకులు


కవిటి: రాజపురంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



సోంపేట: మాకన్నపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్


సంతబొమ్మాళి: హెచ్ఎన్‌పేటలో మాట్లాడుతున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి


నందిగాం: లఖిదాసుపురంలో జెండా ఎగురవేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు ఫాల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జయరాం


కాశీబుగ్గ: మున్సిపాలిటీ మూడోవార్డు పద్మనాభపురంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న నాయకులు

మత్స్యకారుల గురించి మాట్లాడే అర్హత టీడీపీకి లేదు

వజ్రపుకొత్తూరు రూరల్: మత్స్యకారుల గురించి మాట్లాడే అర్హత టీడీపీ నాయకులకు లేదని వైఎస్సార్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు. టీడీపీ 14 ఏళ్ల పాలనలో వారి సంక్షేమాన్ని విస్మరించడంతో పాటు, సమస్యలు విన్నవించుకోనేందుకు వచ్చిన మత్స్యకారులను తోలు తీస్తా..తొక్క తీస్తా అంటూ అవమానించిన టీడీపీ నాయకుల తీరును వారు మరిచిపోలేదని వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు, మత్స్యకార నాయకులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. మత్స్యకారులు, వారి బతుకులపై ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు గతంలో హీనంగా మాట్లాడితే మత్స్యకార మంత్రిగా, ఓ మత్స్యకారుడైన కొల్లి రవీంద్ర అప్పట్లో ఎందుకు జోక్యం చేసుకోలేదని ప్రశ్నించారు. తిత్లీ తుఫాన్ సమయంలో నష్టపోయిన మత్స్యకారులకు కంటి తుడుపు పరిహారంతో చేతులు దులుపుకోవడంతో పాటు కుల వ్యతిరేకులను సంకన ఎత్తుకున్న హీనమైన చరిత్ర టీడీపీ నాయకులది కాదా ధ్వజమెత్తారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మత్స్యకార మంత్రి అప్పలరాజు కలిసి మత్స్యకారుల అభ్యున్నతిని ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. మత్స్యకారులకు రూ. 10 వేలు మత్స్యకార భరోసా, 50 ఏళ్లకే పింఛన్, రాయితీలను అందిస్తున్నారని చెప్పారు. అలాగే కోట్లాది రూపాయలు వెచ్చించి మూలపేట, భావనపాడు, మంచినీళ్లపేట, బుడగట్లుపాలెం, బాపట్ల, ఉప్పాడ వద్ద ఫిషింగ్ హార్బర్లు, జట్టీలు నిర్మిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. పలాస నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక పక్క జిల్లాల నుంచి టీడీపీ నాయకులకు ఇక్కడకు రప్పించి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. తాతలు, తండ్రుల పేర్లు చెప్పుకొని రాజకీయాలు చేసే చరిత్ర కింజరాపు, గౌతు కుటుంబీకులదైతే ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని సీదిరి అప్పలరాజు అభివృద్ధికి అంబాసిడర్‌గా నిలిచారని అన్నారు. పలాసలో చంద్రబాబు పోటీ చేసినా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి అప్పలరాజు విజయం ఖాయమన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వంక రాజు, మండల విప్ తిర్రి రాజారావు, సచివాలయ కో–ఆర్డినేటర్ వడ్డి కరుణాకర్, సర్పంచ్‌లు మువ్వల యజ్ఞా, వంక చిరంజీవి, ఎంపీటీసీ సభ్యుడు వెంకన్న ఉన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ, మత్స్యకార నాయకులు

గురుకులానికి ఫర్నీచర్ వితరణ

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గురుకుల పాఠశాలకు అదే గ్రామానికి చెందిన విశ్రాంతి ఉద్యోగులు రూ. 50 వేల విలువైన క్రీడా పరికరాలు, కుర్చీలను వితరణ చేశారు. వీటిని ప్రిన్సిపాల్ పాపారావు సమక్షంలో బుధవారం అందజేశారు. పరికరాలు అందించిన వారిలో కాస సోమశేఖర్, కె.ముకుంద, కె.త్రినాథ్, సీహెచ్ ధనరాజ్, ఎ.దుర్గారావు ఉన్నారు.

సీఎం జగన్‌కు అండగా ఉందాం

- టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా ఉందామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గోవిందపురం సచివాలయ పరిధిలోని జొన్నలపాడులో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ ఆర్.రామిరెడ్డి, నాయకులు సంపతిరావు రాఘవరావు, దువ్వాడ హైందవి, ఎం.అప్పారావు, ఎస్.భీమారావు, పి.రామకృష్ణ, జె.బాబూరావు, ఆర్.ప్రసాద్‌రెడ్డి, ఎం.నర్సింగరావు, ఎం.భాస్కర్‌రెడ్డి, పల్లి శివ, పిస పాపారావు, చింతాడ చిన్నారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఉపాధ్యాయులకు అభ్యసనాభివృద్ధి శిక్షణ

ఇచ్ఛాపురం రూరల్: కొళిగాం, పురుషోత్తపురం ఉన్నత పాఠశాలల్లో బుధవారం నుంచి ఇచ్ఛాపురం, కంచిలి మండలాలకు చెందిన ఇంగ్లిష్, సోషల్ సబ్జెక్ట్ టీచర్లకు అభ్యసనాభివృద్ధి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఎంఈఓ కురమాన అప్పారావు మాట్లాడుతూ.. 6, 7, 8 తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడంలో నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. ప్రధానోపాధ్యాయులు నరేంద్రనాథ్‌పట్నాయక్, సీఆర్పీ బి.గణేశ్‌లు పాల్గొన్నారు.

లేఅవుట్ పరిశీలన

సాక్షి ఎఫెక్ట్...

సంతబొమ్మాళి: నౌపడ గ్రామంలోని స్టేట్‌బ్యాంక్ వెనుక చెరువును ఆక్రమించి అక్రమంగా వేసిన లేఅవుట్‌ను అధికారులు పరిశీలించారు. 'నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్' శీర్షికతో 'సాక్షి'లో బుధవారం కథనం రావడంతో అధికారులు స్పందించారు. పంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా లేఅవుట్ వేశారని పంచాయతీ కార్యదర్శి రవి తెలిపారు. చెరువు గట్టు తొలగించడం, చెరువులో రాయి వేసి కప్పి విషయాన్ని పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకుని వెళ్తామన్నారు. చెరువులో రాయి వేసి కబ్జా చేసే దృశ్యాలను ఫొటోలు, వీడియోలను ఇరిగేషన్ అధికారులు తీసి ఉన్నతాధికారులకు పంపారు. అనంతరం తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు చెప్పారు.

అంగన్‌వాడీలకు మౌలిక వసతులు

టెక్కలి: అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించే విధంగా నాడు–నేడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ అన్నారు. బుధవారం టెక్కలి డివిజన్ పరిధిలో పలు ఐసీడీఎస్ ప్రాజెక్టు సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, పెయింటింగ్ తదితర పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఆయా కేంద్రాల నుంచి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో పీవోలు, సూపర్‌వైజర్లు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకార గురుకుల పాఠశాలకు స్థల పరిశీలన

వజ్రపుకొత్తూరు: మత్స్యకార గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాల నిర్మాణం కోసం బెండి కొండ వద్ద అవసరమైన స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ బుధవారం పరిశీలించారు. పాఠశాల కోసం సుమారు పది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించారు. గురుకుల పాఠశాల ఐదు నుంచి పదో తరగతి వరకు రెండు సెక్షన్లతో ప్రస్తుతం అక్కుపల్లిలోని తుఫాన్ భవనంలో నడుస్తోంది. పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తహసీల్దార్ బి.అప్పల స్వామి, డీటీ వాయిపల్లి గిరిరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పాపారావు ఉన్నారు.


బెండికొండ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ నవీన్, రెవెన్యూ అధికారులు

కిడ్నీ వ్యాధితో రేషన్ డీలర్ మృతి

వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారధి గ్రామానికి చెందిన చౌకధరల డిపో డీలర్ బి.మోహన్‌రావు (52) కిడ్నీ వ్యాధితో బుధవారం మృతి చెందారు. ఈయన మృతిపై తహసీల్దార్ బి.అప్పలస్వామి, డీటీ గిరిరాజ్, ఆర్ఐ పవిత్ర, రెవిన్యూ సిబ్బంది, డిపో డీలర్లు సంతాపం తెలియజేశారు.

అథ్లెటిక్స్ పోటీలకు డొంకూరు విద్యార్థి

ఇచ్ఛాపురం రూరల్: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలకు డొంకూరు పాఠశాలకు చెందిన విద్యార్థి బి.భరత్ చంద్ర ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయురాలు జె.సరోజిని బుధవారం తెలిపారు. గత నెలలో జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్–14 విభాగంలో బాలురు షాట్‌పుట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు పల్నాడు జిల్లా నరసారావుపేట డీఎస్ఏ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీకాకుళం జిల్లా తరపున భరత్‌చంద్ర పాల్గొనున్నట్లు చెప్పారు.

అన్నిదేశాల్లో భారత దేశమే గొప్ప

కోటబొమ్మాళి: అన్నిదేశాల్లోకంటే భారతదేశమే గొప్పంగా వెలుగొందుతోందని పాండూరుకు చెందిన ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానందసరస్వతి అన్నారు. కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయం వద్ద సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన హిందూ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సర్పంచ్ కాల్ల సంజీవరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు గూట్ల లక్ష్మణరావు, జి.వి.రమణ, సనపల కరుణ్‌కుమార్, వెంకటేశం ఉన్నారు.

వేరుశనగ విత్తనాలు పంపిణీ

సంతబొమ్మాళి: ఉమ్మిలాడ రైతు భరోసా కేంద్రం వద్ద వేరుశనగ విత్తనాలను రైతులకు పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు బుధవారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎం.అప్పారావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.